భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# 28న మాధవరావు స్మారకోపన్యాస సభ



**భారత్ సమాచార్, నిజామాబాద్ జిల్లా**: అణగారిన వర్గాల గొంతుక, మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ నెల 28న నిజామాబాద్‌లోని ఎల్లమ్మగుట్టలో భారీ స్మారకోపన్యాస సభను నిర్వహించనున్నారు. బుధవారం బోధన్‌లోని పీఆర్‌టీయూ భవన్‌లో ఈ కార్యక్రమ వాల్ పోస్టర్లను హెచ్‌ఆర్‌ఎఫ్ ప్రతినిధులు ఆవిష్కరించారు.

నాలుగు దశాబ్దాల పాటు ఎన్‌కౌంటర్లు, లాకప్ డెత్‌లకు వ్యతిరేకంగా మాధవరావు చేసిన న్యాయపోరాటం చిరస్మరణీయమని ఈ సందర్భంగా న్యాయవాదులు కొనియాడారు. ఈ సభకు నల్సార్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావుతో పాటు పలువురు ప్రముఖ న్యాయవాదులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం గంగులు, రమేష్, సీనియర్ న్యాయవాదులు హన్మంతరావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

© 2025 Bharath Samachar